## మహాత్మా గాంధీ ఆశయ

# సాధనకు అందరూ కృషి చేయాలి





మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్
– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 01:** మహాత్మా గాంధీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధ వారం మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి ఉప్పల్ లోని భారత యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహాత్మ గాంధీ జీవితం ప్రజలందరికీ ఆదర్శమని స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ నడిపిన ఉద్యమ తీరు దేశానికి ఎన్నో సామజిక ప్రజా ఉద్యమాలకు ఆదర్శమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుభాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ బిఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి మాజీ ఎంబీసీ చైర్మెన్ తాదూరి శ్రీనివాస్ భారత యువజన సంఘం నేతలు శివారెడ్డి దుబ్బ నర్సింహా రెడ్డి అర్జున్ కార్పొరేటర్లు ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో

# అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 01:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి వేడుకలు అయ్యప్ప దీక్షా పరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి మధు గుండయ్య శర్మ, అయ్యప్ప ఆలయ పూజారి గౌతమ్ శర్మ, శివాలయ పూజారి శ్రీకాంత్ శర్మ ల నేతృత్వంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం గణపతి హెూమం అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తిని ఎల్లారెడ్డి పేట పట్టణంలోని పురవీధుల్లో డి జే భక్తీ పాటల తో అయ్యప్ప స్వాముల ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని అయ్యప్ప స్వామికి చక్ర స్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్మాస్ పూర్ శ్రీను గురుస్వామి, మధు గురుస్వామి, కందుకూరి రవి గురుస్వాముల చే పంచామృత అభిషేకాలు అయ్యప్పకు అభిషేకాలు జరిపారు. నూతన సంవత్సరం ను పురస్కరించుకుని స్వామి వారి వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలను తిలకించి మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు దేవి టిఫిన్స్ మెస్ యజమాని కందుకూరి నవీన్, రాచర్ల గొల్ల పెల్లికి చెందిన గోగురి వెంకటనారాయణ రెడ్డి లు శివ సాయి గార్డెన్ లో వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. రాత్రి 9 గంటలకు ముస్తాబాద్ శ్రీ శాంతి స్వరూపులు రాజు గురుస్వామి కరకములచే పదినిమిట్టాంబడి పడిపూజ ను రాజు గురు స్వామి, సాయి రమ్య దంపతులు నిర్వహించారు. పడిపూజ కు హాజరైన భక్తులకు బొమ్మ కంటి భాస్కర్ జ్యోతి దంపతులు అల్పాహారాన్ని అందజేశారు.

### తిమ్మాపురం 9వ వార్డు ఆర్ ఆర్ నగర్ లో నూతన సంవత్సర వేడుకలు



**షణ్ముఖ వెలుగు కేతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి జనవరి 01** : మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేతనపల్లి మున్సిపాలిటీ తిమ్మాపురం 9వ వార్డు ఆర్ ఆర్ నగర్ లో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా మహిళలు వార్డు సభ్యులు పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ నృత్యాలు చేస్తూ 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ బాణ సంచాలతో ఆహ్వానం పలుకుతూ కేకు కట్ చేసి ఒక్కరికొకరు ఆలింగనం చేసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రేయోభిలాషులు,పుర ప్రముఖులు, కాలనీవాసులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### గొల్లపల్లి వేణుగోపాల స్వామి రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 01:** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి లోని శ్రీ వేణుగోపాలస్వామి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోగురు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మర్రి వెంకట్ రెడ్డి, కోశాధికారి గా గుర్రాల చంద్రమోహన్ రెడ్డి, కార్యదర్శిగా మర్రి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులుగా నిమ్మతుల అంజిరెడ్డి పాశం నారాయణరెడ్డి వంగల హనుమంత రెడ్డి గుర్రాల దేవా రెడ్డి గుర్రాల సత్య రెడ్డి పెండ్యాల వెంకటరెడ్డి శాతాని రామ్ రెడ్డి బైరి రాజిరెడ్డి పొన్నాల రవీందర్ రెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అధికంగా పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# యువత ముందుకు రావాలి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 01:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమాజంపై అవగాహన ఉన్న యువత ముందుకు రావాలని మల్లాపూర్ మండల పద్మశాలి సంఘం కోశాధికారి గొల్లవత్తిని విజయ్ నేత అన్నారు. ఈ మేరకు మొగిలిపేట గ్రామంలో యువకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లలో ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉండి వృత్తి పట్ల బాధ్యత కలిగి ఉండే నాయకులను ఎన్నుకోవాలని, గ్రామాభివృద్ధికి కృషి చేసే నాయకులకు మాత్రమే మద్దతు ఇవ్వాలని తెలిపారు. యువకులు రాజకీయాల్లో రాణించి స్వశక్తితో ఎదగాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలని గ్రామాన్ని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.

## మేకల కాపరి పై ఎలుగుబంటి దాడి



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 01:** ఎల్లారెడ్డి పేట మండలం గుంటపల్లి చెరువు తండా గ్రామ పంచాయతీకి చెందిన మేకల కాపరి భూక్యా నరేష్ నాయక్ (30) పై ఎలుగు బంటి దాడి చేసి గాయ పరిచింది. ఎలుగు బంటి దాడిలో నరేష్ నాయక్ ఎడమ చేతికి తీవ్ర గాయం అయింది. గుంటపల్లి చెరువు తండా సమీపంలోని అటవీ ప్రాంతంలో మేకలను మేపు తుండగా సమీపంలోని చెట్ల పొదల్లో పిల్లల తో ఉన్న ఎలుగుబంటి ఒక్క సారిగా నరేష్ పై దాడి చేసింది. వెంటనే గమనించిన నరేష్ తన వద్ద ఉన్న గొడ్డలితో ఎలుగు బంటి పై ఎదురు దాడి కి దిగి తనకు తాను కాపాడు కోవడం తో ప్రాణాపాయం తప్పింది. ఎలుగుబంటు దాడిలో గాయపడ్డ నరేష్ ను కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డి పేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఎలుగుబంటి దాడి లో గాయపడిన నరేష్ నాయక్ ను ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.


### తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 01 :** మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని తిరుమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్ అమరేంద్ర బాబు వెంకన్న గౌడ్, రాం ప్రదీప్, శ్రీనివాస్, జై సింగ్ ఠాకూర్, కృష్ణమోహన్, మురళి కృష్ణ, కృష్ణమూర్తి, సిహెచ్ రాజు బీడీ దాస్ డీఎల్ ప్రసాద్ శేఖర్, కరుణాకర్ రఫీక్ రమణ గుప్తా శివ కుమార్ గుప్తా రంగ సాయి, నారాయణ రవి ప్రభు, జైపాల్ నాయుడు బాలరాజు రామకృష్ణ వసంతరావు నరసింహ గౌడ్, హరినాథ్ రెడ్డి, నవీన్, భూపాల్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తీన్మార్ మల్లన్న ను కలిసిన మల్లన్న టీం రాష్ట్ర సభ్యుడు ముక్కంటి సాయి చరణ్ పటేల్



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి జనవరి 01:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి గ్రామానికి పీ హెచ్ సి హాస్పిటల్ మంజూరు చేయాలని మరిపెడ మండలానికి సంబంధించిన ఇంటర్ బీటెక్ హైదరాబాద్ లో చదువుతున్న విద్యార్థుల వద్ద కాలేజీ ఫీజులు అధికంగా కాలేజీ యాజమాన్యం తీసుకుంటున్నారని కాలేజీల యాజమాన్యం తో మాట్లాడి వారికి ఫీజులు తగ్గింపు చేయాలని కోరాడు అలాగే తీన్మార్ మల్లన్న మరియు వారి కుటుంబానికి తీన్మార్ మల్లన్న టీం సభ్యులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 01:** అడ్డ గూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన బాసాని వీరయ్య ఇటివలే మరణించాడు .బుధవారం దశదిన కర్మకు వచ్చిన బంధువులు బాసాని వీరయ్య కుటుంబానికి 17 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దామెర్ల వీరయ్య,చెరుకు సింహాద్రి, అక్కెనపెల్లి నర్సయ్య పొన్నాల నర్సయ్య,అక్కెనపెల్లి నాగరాజు,దామెర్ల అశోక్, దామెర్ల సైదులు, నీలగిరి అంతయ్య నీలగిరి శ్రీను పొన్నాల భగత్ సింగ్ దామెర్ల సతీష్ కన్నెబోయిన శ్రీనివాస్, అనంతుల వెంకన్న బండి సతీష్ అక్కెనపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాల హామీల పై ఉల్లేపల్లి గ్రామ రైతులు రైతు కూలీల సంబరాలు

వరి బోనస్ 500 ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి జనవరి 01:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామ రైతులు రైతు కూలీలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం పై హర్షం వ్యక్తం చేస్తూ అలాగే వరి పై ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ప్రకటించడం పై ఇందిరమ్మ గృహ నిర్మాణాల పై అత్యధిక ఆదరణ చూపిస్తూ రైతు కూలీలు గ్రామ రైతులు అందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆదరాభిమానాలు కురిపిస్తున్నారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తూ రైతు నాటు కూలీల గుంపు మేస్త్రి కొలిచాల్మ శారద,బొడ్డు ఉమ బొడ్డు లింగమ్మ, ఉళ్ళోజు సైదమ్మ, బంటు రజిత కుడితెట్టి లక్ష్మి రాసమల్ల మంజుల బంటు స్వరూప గోరంట్ల రమణమ్మ మన్నెం కలమ్మ కొలిచల్మ ఉమ చిదుముళ్ళ భ్రమరాంబా బొడ్డు శైలజ తదితర రైతులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు

## విప్ బీర్ల ఐలయ్య ను కలిసిన ఆలేరు నేతలు




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 1:** పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్ నేతృత్వంలో బుధవారం ఆలేరు కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మి నర్సింహా స్వామి ఆశీస్సులతో ఆలేరు నియోజక వర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. నూతన సంవత్సరంలో ఎవరి రంగంలో వారు విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గం సహకారంతో అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ కాంగ్రెస్ విభాగం అధ్యక్షుడు పోరళ్ళ సతీష్ ఐ ఎన్ టి యు సి యాదాద్రి జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు ఆలేటి అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నే సంతోష్ దూడల రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలేరు షిరిడి సాయిబాబా దేవాలయ ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక కట్ చేసి సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు ఐడియా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సారాబు సంతోష్ కోశాధికారి కస్తూరి వెంకటేష్ ఉపాధ్యక్షుడు సముద్రాల రవి నీల రామన్న సలహాదారులు ఐత వెంకటేష్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సముద్రాల శీను సభ్యులు తోట ప్రశాంత్ బెలిదె సంతోష్ కొత్త వీరేశం జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 01:** మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన తోకల తాతయ్య (50) మద్యానికి బానిసై ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఇంటి ముందు రేకుల షెడ్డులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య లక్ష్మి 47 తో పాటు ఇద్దరు కుమారులు వినోద్ 32 , సాయి కుమార్ 29 లు ఉన్నారు. ఇద్దరు కొడుకులకు వివాహాలు కాగా బతుకు దెరువు కోసం దుబాయ్ దేశానికి వలస వెళ్ళారు. తన తండ్రి మరణ వార్త విన్న కుమారులతో పాటు భార్య మరియు బంధువులు శోక సంద్రంలో మునిగిపోయారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కల్వకుంట్ల సుజిత్ రావు దంపతులు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 01:** టీ పిసిసి డేలిగెడ్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు బుదవారం రోజున వారి స్వగ్రామమైన మొగిలిపేట లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం విడిసి సభ్యులతో సమావేశమై రానున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలతో పాటు గ్రామానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికై చర్చించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్ కోశాధికారి దండ వేణి నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎనడ్ల రాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం, మండల బీసీ సెల్ అధ్యక్షులు వరద సురేష్, దుబాక రాము, అశోక్ , సాయి కిరణ్ ,చిట్యాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని కోరుట్ల కు చెందిన ఆటో డ్రైవర్ సోరు పాక రమణ కుమార్ మృతి

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 01 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ స్థానిక అయ్యప్ప గుట్టకు చెందిన సోరుపాక రమణ కుమార్ (30)తండ్రి పేరు సంపత్ కుమార్ తల్లి పేరు ఇందిర కొన్ని నెలల క్రితమే ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లి తిరిగి వచ్చాడని ఆటో డ్రైవర్ గా మంగళవారం రాత్రి డిసెంబర్ 31 వ తేదీన తన భార్యను కలవడానికి ఆటో లో వరంగల్ వెళ్తుండగా, చలిగల్ బైపాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొనడం తో ఆటో మొత్తం నుజ్జునుజ్జు అయిపోయి అక్కడికక్కడనే మృతి చెందాడు
రమణ కుమార్ కు ఒక సంవత్సరం క్రితమే పెళ్లి అయిందని అతనికి పదిహేను రోజుల క్రితమే పుట్టిన ఒక చిన్నబాబు ఉన్నారని ఆ బాబుని భార్యను చూడడానికి వెళుతున్న రమణకు ఇలా జరగడం తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడం చాలా బాధాకరమని ఆ కుటుంబం మొత్తం రమణ కుమార్ పై ఆధారపడి ఉందని రమణ కుమార్ మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందని మృతుని బంధువులు మిత్రులు తెలిపారు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేసి మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చేయాలని కుటుంబ సభ్యులు బంధువులు కోరుతున్నారు.





## సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో “అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞం”








### వేదాలను వివరించింది వ్యాసభగవానుడు

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 01 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ జవహర్ రోడ్ లోని స్థానిక వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో సంస్కృత భాషలో సామాన్య ప్రజలకు అర్థం కాకుండా కఠినంగా ఉన్న వేదాలను విభజించి 18 వేద పురాణాలుగా వివరించిన వేద వ్యాస మహర్షి మహానుభావుడని అందుకే తను వ్యాసభగవానుడు అయ్యాడని శృంగేరి పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ పేర్కొన్నారు. ‘అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం’లో భాగంగా బ్రహ్మ వైవర్తవ పురాణ ప్రవచనం బుధవారం ప్రారంభం కాగా జనవరి 7 తేదీ వరకు కొనసాగుతుందన్నారు మహేశ్వర శర్మ ప్రవచనం చేస్తూ వేదాలను విభజించాడు కాబట్టే వేద వ్యాసుడు అయ్యాడని పేర్కొన్నారు. పాశ్చాత్య విష సంస్కృతి మోజులో ఆధునిక జీవనానికి అలవాటు పడిన మనందరికీ వ్యాసుల వారు అందించిన అష్టాదశ పురాణాలు ధర్మ మార్గాలని మహేశ్వర్ శర్మ తెలిపారు. ధర్మో రక్షతి రక్షితః అనే శాస్త్ర వాక్యం ప్రకారం ఈ విశ్వానికి ధర్మమే మూలం అట్టి ధర్మాచరణ విషయాలన్నింటినీ వేద వ్యాస మహర్షి పద్దెనిమిది పురాణాల ద్వారా సమాజానికి అందించారు,లోక కళ్యాణం కోరే మన పురాణ విజ్ఞానాన్ని మనం తెలుసుకోవడం,వచ్చే తరాలకు అందించడం మనందరి బాధ్యత, పూర్వం నైమిశారణ్యం లో శౌనకాది మహా మునులకు సూత మహర్షి ద్వారా చెప్పబడిన 18 పురాణాల ప్రవచనం తో కోరుట్ల పట్టణంలో ఈ పురాణ శ్రవణం దొరకడమే ఎంతో పుణ్య ఫలం ఎన్నో జన్మల పుణ్య ఫలంగా కోరుట్ల పట్టణంలో లభిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు . ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, నిర్వహణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, రాచ మడుగు శ్రీనివాసరావు, పిన్నంశెట్టి భానుమూర్తి, వొడ్నాల రామారావు, కోరుట్ల పట్టణ హిందూ వాహిని అధ్యక్షుడు బాలె మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 01:** అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తజన సమూహంతో అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం హరిహర పుత్ర అయ్యప్ప ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసంలో మొదలయ్యే అయ్యప్ప దీక్షను 41 రోజుల పాటు నియమ నిష్ఠలతో మాలా ధారణ ధరించి 41 రోజుల తర్వాత ఇరుముడి తీసుకొని 50 మంది అయ్యప్ప స్వాములు శబరి కి బయలుదేరారు.ఇందులో భాగంగా ఆలయంలో స్వాముల నృత్యాలు,ఆట పాటలు ఆకట్టుకున్నాయి. శబరిమల యాత్ర సందర్భంగా స్వాముల కుటుంబ సభ్యులు, బంధువులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది.స్వాములకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అయ్యప్పస్వామి ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు,పట్టణ ప్రజలు, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కొత్త సంవత్సర వేళ పోలీసులకు టెస్టులు పెట్టిన మద్యం ప్రియులు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 01:** పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డిసెంబర్ 31 రాత్రి తమ ప్రతాపం చూపించారు. ముందుగానే ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి వార్తా పత్రికలు, సోషల్ మీడియా ద్వార పలు హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా మద్యం త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. డ్రగ్స్ వంటి వాటి జోలికెళ్లినా కొరడా ఝుళిపిస్తామంటూ పోలీసులు సీరియస్ గా చెప్పారు. కానీ అసలే కొత్త ఏడాది రాబోతోంది సందడి లేకుంటే ఎట్లా అనుకున్నారో ఏమో కానీ, 31 రాత్రి మద్యం త్రాగి బైక్స్, కార్లు నడుపుతూ వాహనదారులు పట్టుబడ్డారు. పెబ్బేరు మండల కేంద్రంలో డిసెంబర్ 31 మంగళవారం రాత్రి ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా పెబ్బేరు పోలీసులు మాత్రం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ ఏమో కానీ, వారు టెస్ట్ రాసి పాసయ్యారని చెప్పవచ్చు. ఓపిక ప్రదర్శిస్తూ, మందు బాబులకు వారి తరహాలోనే సమాధానమిస్తూ, విధులు నిర్వర్తించారు.పోలీసులు పెద్ద ఎత్తున ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు. మద్యం త్రాగి వాహనం నడిపితే, ఎదురుగా వచ్చే వారికి ప్రమాదం పొంచి ఉంటుందన్న ఆలోచన లేకుండా, హెచ్చరికలు జారీ చేసినప్పటికీ డ్రంక్ అండ్ డ్రైవ్ లో యువత పట్టుబడడం విశేషం.ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి అన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి- ఎం వి ఐ వాసు దేవా రావు




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 01:** రహదారి భద్రతా నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ వాసు దేవా రావ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం పెబ్బేరు పట్టణంలోని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, సీట్ బెల్టు పెట్టుకోవాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పకుండా నమోదు చేస్తామని అన్నారు. అదే విధంగా మద్యం తాగి వాహనాలు నడుపవద్దన్నారు. కార్యక్రమంలో వాహనదారులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

